## బలైన బేబీ మౌనికకు న్యాయం చేయాలి



మెయిన్‌లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 26 ఫిబ్రవరి, 2026 | పేజీలు : 06


# ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ

### కలెక్టర్ పి.ప్రావీణ్య

**పజాపక్షం/సంగారెడ్డి :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుదవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విదానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబందనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నా పత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మద్య ఏలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం ,మెడికల్ కేర్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం ,టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన బందోబస్తు మద్య నిర్ధేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఏలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనీఖీలో సంబందిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ,అదికారులు పాల్గొన్నారు.



### తండాల అభివృద్ధికి
## కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:**గిరిజన తండాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) నుండి మంజూరైన రూ.11.90 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేపలగడ్డ తండాలో సర్పం చ్ గుగులోతు మోతీలాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కడియం మాట్లాడుతూ గతంలో ఉన్న ఎమ్మెల్యే ఏనాడు తం డాలను పట్టించుకోలేదని, పనులు చేయ ని చాతగానోళ్లే చాలా మాట్లాడుతారని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై మండిపడ్డారు. కుసుంబాయి తండా రోడ్డు నుండి వేపలగడ్డ తండా వరకు రోడ్డుతోపాటు బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జగదీష్ చందర్‌రెడ్డి, లింగాజీ, ఉప సర్పంచ్ బజ న్లాల్, ఎంపీడీవో శ్రీనివాసులు, తహశిల్దార్ ఫణికిషోర్, తదితరులు పాల్గొన్నారు.

**బొమ్మకూరు కాలువ పనులను వారం రోజులలో పూర్తి చేయాలి:** బొమ్మకూరు రిజర్వాయర్ కాలువ పనులను వారం రోజులలో పూర్తి చేసి మంగలిబండ తండాలోని రైతులకు సాగునీరు అందించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్మెట మండలంలోని హన్మంతాపూర్‌వద్ద బొమ్మకూరు ఎడమ ప్రధాన కాలువ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలో ఉన్న తుంగ, నాచుతో పాటు పూడికతీత పనులను వారం రోజులలో పూర్తి చేసి మండలంలోని మంగలిబండ తండా వరకు సాగునీరు అందించడానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

# వరంగల్‌లో పొలిటికల్ హీట్

### నాయిని వర్సెస్ వినయ్ భాస్కర్

**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య పొలిటికల్ వార్ రాజుకుంది. ఇటీవల భద్రకాళీ మాడ వీధుల విస్తరణలో భాగంగా పరిసరాల్లో అడ్డుగా ఉన్న పలు దుకాణాలను తొలగించారు. ఇందులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తల షాపులు ఉండటం వివాదానికి కారణమైంది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే దళితులైన బీఆర్ఎస్ కార్యకర్తల షాపులను తొలగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య వైరం మొదలైంది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తప్పుబట్టారు. మాజీ ఎమ్మెల్యే తన స్వార్థ రాజకీయాల కోసం అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతల ఆగ్రహం**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మధ్య పొలిటికల్ వార్ తారాస్థాయికి చేరింది. కొద్ది రోజులుగా వీరిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. గతంలో భద్రకాళీ చెరువు పూడికతీత పనుల సందర్భంగా వీరి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం నడిచింది. ఈ విషయంలో అప్పట్లో మాజీ మంత్రి కేటీఆర్ సైతం స్పందించడం సంచలనం కలిగించింది. ఆ వివాదం సద్దుమణిగిందనుకునే లోపే మాడ వీధుల విస్తరణ పంచాయితీ మొదలైంది.మరోవైపు, రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ కార్పొరేటర్ ఒకరు కాంగ్రెస్ కార్యకర్తపై కత్తితో దాడి చేసి గాయపరచడం కలకలం రేపింది. ఈ సంఘటనను సీరియస్ గా తీసుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ నగరంలో ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారని, ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆయనను నగర బహిష్కరణ చేయాలని కోరారు. ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు వరంగల్ నగరంలో సంచలనం రేపాయి. దీంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయినిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.



## నాయినిని కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టిఎన్‌జిఓస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా జేఏసీ చైర్మన్ టీఎన్ జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పేరు మార్చి డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహకు, రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ లకు హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్,కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మీ ప్రసాద్,జిల్లా నేతలు రాజేష్ ఖన్నా,సర్వర్ హుస్సేన్,రాజేశ్వర్ రెడ్డి,కలకోట్ల భరత్, రాజీవ్,అనూప్,పృథ్వీ, విజయ్ కుమార్,నిఖిల్, విక్టర్, గోవర్ధన్, హమీద్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పెళ్లికి సర్పంచ్ అనిత కానుక

**ప్రజాపక్షం/వేలేరు:** సర్పంచ్ ఎన్నికల సమయంలో ఆడపిల్ల పెళ్లికి రూ,5116 ఇస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు బుధవారం వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన జల్తారు రమేష్ కుమార్తె మమత వివాహం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరుగగా ఈవేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి రూ,5116 కానుకను ఇచ్చిహామీని నేరవేర్చారు .ఈసంధర్భంగా అనితనర్సింగారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ ఆడపిల్ల పెళ్లికి రూ,1,00116 (ఒక లక్ష నూట పదహార్లు) ఇవ్వడం ప్రాంబించారో అలాగే పీచర గ్రామంలోని ప్రతిఆడపిల్ల పెళ్లికి రూ,5116 లు సర్పంచ్‌గా పదవిలో ఉన్నంతకాలం నాగౌరవవేతనాన్ని సైతం ఇస్తానని తెలుపుతూ పీచర గ్రామఅభివృద్ధికోసం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారిగా అమలు చేస్తున్నానని తెలిపారు. హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు ఆడపిల్ల పెళ్లికి గ్రామసర్పంచ్ అనితనర్సింగారావు మేనమామ లాగా రూ,5116 ఆర్ధక సహాయం చేయడం హర్షించదగ్గ విషయంగా మండలప్రజలు భావిస్తూ అనితరన్సింగారావు ఆదర్శ దంపతులని కొనియాడబడుతున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనితనర్సింగారావు, ఉపసర్పంచ్ గుడికందుల ప్రశాంత్, మాజీకోఆప్షన్ సభ్యుడు జాని, వార్డు సభ్యులు గ్రామస్తులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకీల్లు పంపిణీ చేసిన మాజీమంత్రి

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని కమ్మరిపేట గ్రామంలో గ్రామముద్దు బిడ్డ మాజీమంత్రి గుండె విజయరామారావు ధర్మసాగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన బాలికలకు సైకీల్లను పంపిణీ చేయడం జరిగింది ఈసంధర్భంగా విజయరామారావు మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఆదర్శ వంతమైన జీవితాన్న గడుపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జోడుముంతల కిరణ్, కాట్రేవుల రాజుయాదవ్, సీత దుర్గాప్రసాద్‌రావు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




**ప్రజాపక్షం/నర్సంపేట:** నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పాపపై కుల దురహంకారంతో దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నర్సంపేట పట్టణంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలు ఓట్ల ద్వారా అధికారం కోసం ప్రజల మధ్య కుల మత ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పసికందు జీవితం ఆరిపోయిందన్నారు. ప్రజల మధ్య విభజన రేఖను గీస్తూ వివిధ ప్రచార ప్రసార మాధ్యమాల ద్వారా మాకులం గొప్పది అంటే మా మతం గొప్పది అంటూ కుల ఉన్మాదం పెంచుకుటున్న ప్రజలలో కనీస ప్రజాస్వామిక చైతన్యాన్ని అందించడంలో పాలక పార్టీలు ఘోరంగా విఫలమైనాయని అన్నారు. రెండు నెలల పసికందు మరణానికి బాధ్యులైన కుల దురహంకారులకు కఠిన శిక్ష విధించాలని భవిష్యత్తులో ఇలాంటి అనాగరిక చర్యలు జరగకుండా ప్రభుత్వాలు, అధికారులు నిర్మూలన చైతన్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మతం పేరుతో ప్రజలను చీల్చుతున్న కొన్ని పార్టీలు మత అగ్రకుల దృహంకారం పండగ విప్పిన కాటు వేస్తుంటే ఈ మత పరిరక్షకులు మతం పేరుతో పబ్బం గడుపుకుంటున్నావాళ్లు అడ్రస్ లేకుండా దొంగ మౌనాన్ని పాటిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు చిర్ర సూరి, నర్సంపేట కార్యదర్శి అడ్డురి రాజు, డివిజన్ నాయకులు దార లింగయ్య, భూర్య లాలు, కత్తుల కొమురయ్య, మాడ అశోక్, భూక్యా బుచ్చయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

**ప్రజాపక్షం/నెక్కొండః** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జాతర సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలో రెండు నెలల పసిపాప మృతి చెందడం అత్యంత దారుణమని నెక్కొండ మాజీ ఎంపిపి గటిక అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. జాతరకు వెళ్ళిన కుటుంబంపై కుల వివక్షతో దాడి చేసి, తల్లి దండ్రులపై దౌర్జన్యానికి పాల్పడడమే కాకుండా పసిపాపను కూడా కాపాడకుండా అమానుషంగా ప్రవర్తించడం కుల ఉన్మాదానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనలో బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులను కాపాడే ప్రయత్నాలు జరిగితే బిసి, బహుజన సమాజం సహించబోదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గటిక అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## వ్యవసాయ రంగాన్ని బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్న మోదీ



**ప్రజాపక్షం/నర్సంపేట :** భారతదేశ రంగాన్ని ఈ దేశ కార్పొరేట్లకు సామ్రాజ్యవాదులకు మోడీ ప్రభుత్వం అప్పగిస్తున్నదని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కోటేశ్వర్‌రావు అన్నారు. ఏఐకేఎంఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన నర్సంపేట పట్టణంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఇటీవల కాలంలో నూతన విత్తన చట్టం బిల్లు విద్యుత్ సవరణ బిల్లులను తీసుకువచ్చిందన్నారు. బిల్లు ఆమోదం పొందుతే రైతుకు విత్తన ఉత్పత్తి చేసే హక్కును కోల్పోతాడన్నారు. బహుళ జాతి కార్పొరేట్ సంస్థలు తయారు చేసిన విత్తనాలు, క్రిమిసంహారక మందులు వాడడం వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సవరణ బిల్లు వల్ల విద్యుత్ రంగం కూడా పూర్తిగా ప్రైవేటు వర్గాల చేతిలోకి వెళుతుందని,ప్రైవేటు కంపెనీలకు సబ్సిడీలు ఇవ్వడం రైతుల ఉపయోగించే మోటార్లకు మీటర్లు బిగించే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. విద్యుత్ మీటర్లకు ప్రీపెయిడ్ పద్ధతి ద్వారా రీచార్జ్ చేసుకునే విధానం తీసుకొస్తుందని ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త రైతు సంఘాలు నిర్వహించే ఐక్య ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ బొమ్మెడ సాంబయ్య, రాజేందర్, తిరుపతి, భోగి సారంగపాణి , శ్యామల రమేష్, మల్లన్న, మాచర్ల విజయ్, కొంపెల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి




**ప్రజాపక్షం/వరంగల్:** సమాజంలో అన్ని వర్గాల ప్రజలు కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) జిల్లా కార్యదర్శి సంఘీ ఎలేందర్‌లు కోరారు. బుధవారం వరంగల్ జిల్లా శివనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో హనుమకొండ జిల్లా ఐనవోలు గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ యువకుడు కొమ్మోజు హరినాథ్, గౌడ సామాజిక వర్గానికి చెందిన గుర్రపు మైత్రి సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాల సాక్షిగా ఆదర్శ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాంతర వివాహాలతోనే అమరులు కలలుగన్న సమ సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. మహనీయుల బాటలో ఒక్కటైన నూతన వధూవరులు హరినాథ్‌మైత్రికి యావత్ సమాజం అండగా నిలవాలన్నారు. ఇరు కుటుంబాల నుండి ప్రాణహాని ఉన్నందున పోలీసు అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, ప్రేమికులకు తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకురాలు చిట్యాల సువర్ణ, డిహెచ్‌పిఎస్ నాయకులు మంద నవీన్, వేల్పుగొండ నర్సింగరావు, బిసి హక్కుల సాధన సమితి నాయకుడు బెజ్జంకి ఏకాంబ్రచారి తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎసికే రేట్లు పెంచాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏసికే రేట్లు పెంచాలని ఐఎఫ్‌టియూ రాష్ట్ర కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ అరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. కూలి రేట్లు పెంచుకోవాలని జనవరిలో 2026 ఉమ్మడి వరంగల్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ నోటీసును బుధవారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎఫ్‌సిఐ ఇతర గోదాములలో పనిచేస్తున్న సుమారు 2500 మంది హమాలీ కార్మికులు 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. లారీలలో వచ్చే 580 బస్తాలు, ఒక బ్యాగ్ 50 కెజిలు, బియ్యం బస్తాలను దిగుమతి చేస్తారు. ఇట్టి రేట్లకు గత డిసెంబర్ 2025లో గడువు ముగిసిందని, కానీ వారు రోజు గడిచిన కానీ మిల్లర్ ఒప్పందంకు రాలేదు. బుధవారం తిరిగి చర్చలు విఫలం కావడంతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏసికే రేట్లు పెంచాలని 48 రోజులుగా కార్మికులను పట్టించుకోవడం లేదని ఉమ్మడి వరంగల్ జిల్లా యజమాన్య చర్చలకు రావడం లేదని వారు వస్తే ఒప్పందం చేస్తామని వారు అంటున్నారు. మహబూబాబాద్ ఇస్తున్న కూలీ ఇక్కడ ఇవ్వడం లేదని, అలాగే ప్రభుత్వ గోదాములలో నింపిన బియ్యం స్టాక్ ఖాళీ చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించడానికి వలన హమాలీ కార్మికులు పని కోల్పోతున్నారు. కావున స్టాక్ ఖాళీ చేసి కార్మికులకు పని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హమాలీ కార్మికుల చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని ఇన్సూరెన్స్ కట్టించాలని ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు యాజమాన్యమే బాధ్యత వహించాలని చెబుతూ ఈ సమ్మె నోటీసును అడిషనల్ కలెక్టర్ సివిల్ సప్లయి వరంగల్‌కు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అందజేశారు.

ఈ చర్చలలో రైస్ మిల్లర్స్ తరుపున రవీందర్‌రావు, కోటేశ్వరరావు, రవీందర్ తదితరులు పాల్గన్నారు. కార్మికుల తరుపున మందాటి శ్రీనివాస్, యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘుసాల సుమన్, ఐఎఫ్‌టియూ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని సతీష్, ముసుకు నరసయ్య, మేకల రమేష్, ఈదుల రవి, గంట రమేష్, నాగలి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని రామన్నపేట సమీపంలో ఉన్న శ్రీ బాలా నగర వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉదయం సుప్రభాత అనంతరం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, పూర్ణాహుతి తీర్థ అన్న ప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం 4గంటల నుండి 6గంటల వరకు నారాయణీయం సామూహిక పారాయణం శ్రీశ్రీశ్రీ జీయర్ స్వామి వారిచే మన ఆలయంలోని శ్రీమద్ భగవద్గీత పోటీలలో సువర్ణ పథకం సాధించిన వారిని జీయర్ స్వామి వారిచే మంగళాశాసనంలు ఇచ్చారు. తర్వాత స్వామి వారు శేష వాహనంలో నగరంలోని వీధులలో విహరించారు. దేవతాహ్వానం అనంతరం తీర్థ ప్రసాద గోష్టితో నేటి ఉత్సవాలల అశేష భక్తజనం ఆలయంలోని సేవా సమితుల సభ్యులు ఆలయ ఈవో రత్నాకర్‌రెడ్డి ఆలయ అధికారులు సాంబయ్య, ఆలయ చైర్మన్ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, అయ్యగార్లు శ్రీధరాచార్యులు, వెంకటేష్, శ్రీనివాస్ అయ్యగార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేయు క్రమంలో గ్రామంలో నుండి ఎలాంటి అనుమతులు లేకుండ చెవుల లింగయ్య అనే ట్రాక్టర్ డ్రైవర్ టిఎస్ 01 యుసి 5843 నెంబరు గల ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుకను తరలిస్తూండగా పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సురేష్ తెలిపారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నగేష్,తిరుపతి పాల్గొన్నారు.

## కెజిబివిలో హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి గ్రామంలోని కెజిబివి పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఆద్వర్యంలో డా,వైశాలి బుధవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈసంధర్భంగా డా,వైశాలి మాట్లాడుతూ పాఠశాలలోని బాలికల ఆరోగ్య పరమైన స్థితిగతులను పరీక్షించి మెడిసిన్స్ అందించడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్రవంతి,లోడీసొసైటికి చెందిన జర్మనీ దేశస్తులు మిసెస్ ఆంట్జెకనియ,మిస్టర్ రోషన్ మిన్జ్,హెచ్‌వి ప్రభావతి,ఎఎన్ఎం రాధిక,ఆశాకార్యకర్తలు పద్మ,శోభ పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ జడ్‌పిటిసి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలో జరిగిన పలు వివాహ శుభకార్యాల్లో బుధవారం మాజీ జడ్పిటిసి చల్ల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మెగ్లూర్ గ్రామంలో చల్ల లావణ్య, సమ్మిరెడ్డి కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నారం గ్రామంలో సూరం ఉమాదేవి సమ్మి రెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు భవాని పవన్ కళ్యాణ్‌లను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని కుదురుపల్లి గ్రామంలో దుర్గం రాజేశ్వరి రమేష్‌ల కుమారుడు వివిహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మి ఎడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ తాజుద్దీన్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోవిందరావుపేటలో ఒక వృద్ధుడు రోడ్డు దాటుతున్న క్రమంలో ఒక బైకు రైడర్ అతనిని ఢీకొట్టడంతో పక్కన రోడ్డుపై పడిపోయాడు అక్కడ ఉన్నవారు పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలపడంతో వెంటనే ఎస్ఐ తాజుద్దీన్ ఆ వృద్ధుడిని పక్కన కూర్చొబెట్టి ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ ని చేసి అనంతరం అతని మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు.

## హెల్మెట్‌తోనే భద్రత ఎస్ఐ గిరిధర్‌రెడ్డి

**ప్రజాపక్షం/గూడూరు:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం గూడూరు మండలంలోని వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు సమర్థంగా ఉండాలి హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణ అత్యంత అవసరమని తెలిపారు. వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలని సూచించారు. నిబంధనలు అతి క్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పోలీసులు కుమార్ రాము తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు తొలి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఈపరీక్షలకు మొత్తం 248 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 247 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒకరు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. ప్రశ్నాపత్రాల పంపిణీ నుంచి పరీక్ష ముగిసే వరకు కఠినమైన పర్యవేక్షణ కొనసాగింది. పరీక్షల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సీఐ సూర్యప్రకాశ్ ఎస్సై గిరిధర్ రెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేపట్టి అనుమానాస్పద ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బందితో కలిసి పటిష్ట చర్యలు తీసుకున్నారు. మిగతా పరీక్షలు కూడా ఇలాగే సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

## చొక్కారావు లొంగుబాటుకు సహకరించిన డిజిపి



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామ నివాసి బడే దామోదర్ అలియాస్ చొక్కారావు మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినందుకు ఆదివాసి సమాజం ఆదివాసి సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి అని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య కొనియాడారు బడే చొక్కారావు ప్రస్థానం కాల్వపల్లి గ్రామంలో మొదలుపెట్టి పదవ తరగతి పస్రా గ్రామం ప్రభుత్వ పాఠశాల లో 1994 సంవత్సరంలో చదువుకొని ఇంటర్మీడియట్ గోవిందరావుపేట లో ఫస్ట్ ఇయర్ చదువుతుండగా రాడికల్ విప్లవ భావాలకు ఆకర్షితుడై1995 సంవత్సరంలో పీపుల్స్ వార్ గ్రూపులో చేరారు నేటికీ 30 సంవత్సరాల మావోయిస్టు ఉద్యమంలో అంచలంచెలుగా ఎదిగి ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని నిస్వార్థంగా నమ్ముకున్న సిద్ధాంతం కొరకు పనిచేసి మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి ఎదుట లొంగిపోయినందుకు వనం వీడి జనజీవన స్రవంతిలో కలిసినందుకు ఆదివాసి సంఘాలుగా సంతోషం వ్యక్తం చేస్తూ అదే స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్యం తేవాలని తెలంగాణ ప్రజల ఆదివాసుల ఆకాంక్ష అన్నారు ఈ కార్యక్రమంలో మన్య సీమ జిల్లా నాయకులు తొలేం నరసింహారావు ఆక తిరుమలరావు తోలేం సుధాకర్ చాద హరిబాబు మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు జబ్బ నరేష్ పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ విద్యార్థులకు వరం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ విద్యార్థులకు వరమని మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వం బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల విద్యార్థుల విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాదేవపూర్ పాఠశాల విద్యార్థులు స్కాలర్షిప్‌కు అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్షలో మహాదేవపూర్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు 8 మంది. జాబియా బేగం,వెలగందుల తన్మయి, బిల్ల అంజలి, మాడిగ స్నిగ్ధ,మాడిగ అక్షిత, కాపరబోయిన మనస్విని, పెద్దపెల్లి శివాని, స్తోహిత్‌లు అర్హత సాధించారని అన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు అర్హత సాధించడం జిల్లాలో మహాదేవపూర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థాయిలో ఉండడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విద్య పట్ల ఉపాధ్యాయులు చూపిస్తున్న ప్రేమ కృషికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుధ ప్రియ, ప్రసూన, రజిత, అజ్మత్ పాష, ఆంజనేయులు, సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కుమ్మెరలో రజక కుటుంబానికి న్యాయం జరగాలి



**ప్రజాపక్షం/మంగపేట:** మండల కేంద్రంలో కుమ్మెరా లో రజక కులానికి చెందిన రెండు నెలల పసి బిడ్డ కుటుంబనికి అండగా నిలిచినా మంగపేట మండల రజక సంఘం కులస్థులు బుధవారం మండల రజక సంఘం మండల అధ్యక్షులు నూతులకంటి రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు కుమ్మెరా లో రజక కులం పాసి పాపా మరణానికి కారకులైన రెడ్డి కులస్థులను తక్షణమే శిక్షించాలని తూక రాంరెడ్డి సర్పంచ్ ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ వెంటనే సస్పెండ్ చెయ్యాలని తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు చెందిన అనేక కులాలకు ఇలాంటి పరిస్థితులు అనేకం జరుగుతున్నాయి వీటికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పావురాల భిక్షపతి మండల ఉపాధ్యక్షులు కుదురుపాక జనార్దన్, ప్రధాన కార్యదర్శి లోంకా రాజు, రాచకొండ గణేష్, నూతులకంటి ఈశ్వర్ చంద్, గట్టికొప్పుల ఉపేందర్, తాటి రమణ , పున్నెం నాగలక్ష్మి, నూతులకంటి రాధికా, కొండపర్తి రమ, పుష్ప అరుణ, జానకమ్మ, లోంకా వెంకటేష్, గంగులి శ్రీను, గౌరీశంకర్, గణేష్, నరేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు నెలకు రూ.25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందించి ఇట్టి పథకాలను అమలు చేస్తామని ప్రకటించడం స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23న రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం 08 వారాల లోపు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని తీర్పునివ్వడం జరిగిందని, 8 వారాలు లేదా పదివారాలైన పరవాలేదు కానీ ఇచ్చిన మాట ప్రకారం వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. పది సంవత్సరాలు ఆగిన వాళ్ళం ఈ ఎనిమిది నెలలు ఆగలేమా ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమ కారుల సమస్యపై కమిషన్ ఏర్పాటు చేసి ఉద్యమ కారుల అన్ని డిమాండ్లను త్వరలో నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు మండల రవీందర్ రెడ్డి, భారతక్క బొమ్మెర,రాజేశ్వరి, ప్రసన్న, ఒరుగంటి లక్ష్మి, గాదాం జయ, లావుడియా తిరుపతమ్మ, మామిడి శారద, లత, భాగ్యలక్ష్మి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## జీడికల్ అంగడివేల ఆదాయం 22,03,000 రూపాయలు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని జీడికల్ గ్రామం లోని గల శ్రీ వీరాచల జీడి కంటి రామచంద్ర స్వామి, దేవాలయం లోని గల బుధవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, వేలం పాట నిర్వహించడం జరిగిందని దేవాలయ ఈవో చిన్నం వంశీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, యొక్క వేలంపాటలో 15 మంది సభ్యులు సీలు టెండర్లు పాల్గొన్నారు. నాలుగు బహిరంగ వేలంలో పాల్గొనగా, ఈసీఎల్ కుషాయిగూడ ఆలూరు ఓంకారనాథ్, వాస్తవ్యులు, 22,03000 రూపాయల వేలం పాట పాడి దక్కించుకున్నారని వారు అన్నారు. గత సంవత్సరం, 14,52,000 రూపాయలు రాగా, ఈ సంవత్సరం, 7,51000, రూపాయలు ఆధారంగా వచ్చాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఇన్స్పెక్టర్, ఎన్.నిఖిల్, సిబ్బంది, భరత్, మల్లేశం, జీడికల్ గ్రామ సర్పంచ్, గండబోయిన నరేష్, వార్డు మెంబర్లు, నీలం బుజ్జి కుమార్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ ఆరె రవికుమార్ అన్నారు. స్థానిక గ్రామ పంచాయితి ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారి మరమ్మత్తులు, గృహలక్ష్మి , పింఛన్ల మంజూరు తదితర అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ మేరకు త్వరితగతిన తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం అవసరమన్నారు. డ్రైనేజి వ్యవస్థ పక్కన పెట్టి ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంత ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల రాజు, పంచాయితి కార్యదర్శి నర్సింహాచారి, జెడ్పీ పాఠశాల హెచ్ఎం సుధాకర్, వార్డు సభ్యులు, అంగన్వాడి అంజుమ్, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, సీఏలు రమ్య నర్సింహులు, రమ, సులోచన, సుమ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో రోడ్లు గుంతలు పూడ్చివేత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడకుండా గ్రామంలోని యువత సర్పంచ్ సహకారంతో గుంతలమైన రోడ్డును మట్టిపోసి స్ఫూర్తిగా నిలిచారు. జఫర్‌గడ్ మండలంలోని షాపెల్లి గ్రామంలోకి వెళ్లే రోడ్డు గుంతలు ఏర్పడడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతుండడంతో షాపెల్లి గ్రామ యువకుల సహాయంతో సర్పంచ్ తాళ్లపెల్లి సుభాష్ చంద్రబోస్ మొరం పోయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంట రమేష్, రాజకుమార్, రమేష్, కస్తర్ల రమేష్, బక్కయ్య పాల్గొనడం జరిగింది.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని 16 పరీక్షల కేంద్రాలలో మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాపగా మొదటి సంవత్సరం జనరల్ 3397 విద్యార్థులకు 3350 హాజరయ్యారన్నారు. విద్యార్థుల హాజరు పర్సంటేజ్ 96.94శాతం నమోదైందన్నారు. డీఐఈవో జనగామలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగింది. డెక్ సభ్యులు కె సునంద, శేఖర్ నర్మెట లోని పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారు. కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించి ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

## ఝాన్సిరెడ్డి, యశస్వినిరెడ్డిలపై ఆరోపణలు చేయడం తగదు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నలమాస రమేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఇచ్చే డబ్బుల కోసం ఆశపడి రెండేండ్లకోసారి ఇండియాకు వచ్చి, రెండు రోజులు ఇక్కడ గడిపి ప్రజల సమస్యలపై ఎప్పటికపుడు స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సిరెడ్డిలను విమర్శించడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రజల సేవే తమ లక్ష్యమన్నారు.

## మెదక్ పట్టణంలో పదో తరగతి మూల్యాంకన కేంద్రం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అలుపెరుగని పోరాటంతోనే మెదక్ పట్టణంలో 10వ తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు అయ్యిందని తపస్ జిల్లా కోశాధికారి మంగళ నర్సింలు అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రమైన పాపన్నపేటలో విలేకరులతో మాట్లాడారు. సుమారు దశాబ్ద కాలంగా తపస్ ఆధ్వర్యంలో మూల్యాంకన కేందర్ం కోసం పోరాటం చేశామన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో మెదక్ పట్టణంలో మూల్యాంకన కేంద్రం ఏర్పాటు అయిందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన తపస్ రాష్ట్ర నాయకులు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ప్రహరీ పనులు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట మండల పరిధిలోని చిత్రియాల్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సుమారు పది లక్షల వ్యాయాయంతో ఈ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు ఆ గ్రామ సర్పంచ్ బైరి సురేష్ వెల్లడించారు. విడుదలవారీగా గ్రామాభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు విద్యతోనే భవిష్యత్తు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** విద్యార్థులకు విద్యతోనే భవిష్యత్తు ఉంటుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం పాపన్నపేట్ మండలం నాగసాన్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య భవిష్యత్తు అని, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తెవాలన్నారు. 100 ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు స్పందించి నక్షబాటలోనే రోడ్డును వేయించాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** అధికారులు స్పందించి నక్షబాట లోనే రోడ్డును వేయించాలని వృద్ధ దంపతులు బందె విజయరెడ్డి, రామనాథ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలో బుధవారం విజయరెడ్డి రామనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మాతండ్రి స్వర్గీయ దొంతి రెడ్డి నర్సింహారెడ్డికి మేము నలుగురం ఆడపిల్లలం సంతానం కాగా వ్యవసాయ భూములను అందరికి సమానంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని ఆమె వివరించారు. గ్రామ శివారులో సర్వేనంబర్ 25లో 17 ఎకరాల భూమి ఉండగా పద్మారెడ్డి, నర్సింహారెడ్డి, అన్నదములకు సమానంగా భూములున్నాయని, అందులో మా ఇస్సాకు వచ్చిన భూమిలో నుంచి దొంతిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమంగా మట్టి రోడ్డును వేయిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నుంచి సర్వేనంబర్ 22, 23, 24, 25, 26 లలో నుంచి బంగారమ్మ వరకు నక్షబాట రోడ్డు ఉండగా మమ్మల్ని పూర్తిగా అన్యాయం చేయాలని మా సొంత భూమిలో నుంచి రోడ్డు వేయించాలని రాంచంద్రారెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. నక్షబాట రోడ్డును సర్వే చేయించాలని గత ఏడాది నవంబర్ నెలలో జిల్లా కలెక్టర్



రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందించామని, సర్వే చేయకుండా అడ్డుకుంటూ మాపై దాడి చేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుడినని అధికారులను మచ్చిక చేసుకుంటూ బడా నాయకులతో ఫోన్‌లు చేయిస్తూ రాంచంద్రారెడ్డి మమ్మల్ని తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నక్షబాటలోనే రోడ్డును నిర్మించాలని విజయ రెడ్డి దంపతులు విజ్ఞప్తి చేశారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో నూతన పరిశోధనలు ఆవిష్కృతం

### టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**ప్రజాపక్షం/గజ్వేల్:** పుస్తకాల్లో నేర్చుకున్న విజ్ఞానాన్ని విద్యార్థులు ఆచరణలో చూపించే అద్భుత వేదికే వైజ్ఞానిక ప్రదర్శన అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని సాయి జీడిఆర్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఉడాన్2k26 వైజ్ఞానిక ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని, పరిశోధన సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి అవకాశం ఉంటుందని, ప్రజల ముందు మాట్లాడే నైపుణ్యం వస్తుందని తెలిపారు. సమాజానికి ప్రయోజనం చేకూర్చాలనే కొత్త ఆలోచనలు పెరగడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహద చేస్తుందని, ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు, విద్యార్థుల భవిష్యత్తు ఆవిష్కరణలకు




మొదటి అడుగని స్పష్టం చేశారు. సైన్స్ అంటే మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, ప్రకృతిని అధ్యయనం చేయడం అని, సైన్స్ అనేది ఎక్కడో లేదని, అది మన దైనందిన జీవితంలో ప్రతి క్షణం భాగమై ఉంటుందని చెప్పారు. ఇలాంటి ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను బయటకు తీస్తున్న సాయి జీడీఆర్ పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ సోమేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**ప్రజాపక్షం/రామాయంపేట:** మాయంపేట మున్సిపాలిటికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. బుదవారం పట్టణంలోని మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ముందుగా చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజుతో పాటు కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, గుగ్లోతు రవి, దేవుని రంజిత్, మద్దెల మాదవి, చౌదరి చరిత, కొక్కు ప్రవీన్‌కుమార్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి అద్వర్యంలో పాలకవర్గానికి శాలువలతో ఘనంగ సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు సరాపు యాదగిరి, పోచమ్మల గణేష్, యాదవ సంఘం అద్యక్షులు గాయంతి కుమార్, నాయకులు బసన్నపల్లి రాజు, అన్నమైన పోచయ్య, గాయంతి మల్లయ్య, ఎర్రగొల్ల రమేష్, బాలమల్లయ్య, గాయంతి రాజు, గాయంతి శ్రీశైలం, గోపాల్, ఎర్రగొల్ల శ్రీశైలం, యాదగిరి,



మల్లేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్మెన్ గజవాడ లావణ్య మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ప్రకటించారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తామని పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు సహకారంతో ముందుకు సాగుతామని పిలుపునిచ్చారు.

## బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండల కేంద్రం లోని నస్కల్ ఎక్స్ రోడ్డు వద్ద భిక్నూర్ నుండి సిద్దిపేట వెళ్తున్న బాల కృష్ణ, నిజాంపేట్ గ్రామానికి చెందిన కొమ్మాట తిరుమలయ్యలకు రెండు బైక్ లు ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి 108 అంబులెన్సు సిబ్బంది స్వామి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. 108 పైలట్ నవీన్ వున్నారు.



## రోడ్డు భద్రత వారోత్సవాల్లో విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై రాజేష్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే మీరందరూ బాగా చదవాలన్నారు. సెల్ ఫోన్, టీవీలను ఎక్కువగా చూడకూడదు అన్నారు. మీకు ఏమైనా వస్తువులు దొరికితే పోలీస్ స్టేషన్లో అప్పజెప్పాలన్నారు. రోడ్డుపై వెళ్తున్నప్పుడు ఏమైనా యాక్సిడెంట్లు జరిగినట్లయితే 108కు ఫోన్ చేయాలన్నారు. ఏదైనా ఆపదలు సంభవించినప్పుడు 112 కు ఫోన్ చేయాలన్నారు. బైకుపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ తప్పకుండా వాడాలని సూచించారు.

## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్



**ప్రజాపక్షం / గజ్వేల్:** సంపూర్ణ ఆరోగ్యం కోసం పట్టణ ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ పేర్కొన్నారు. బుధవారం 1 వ వార్డులో మురికి కాల్వలు, లోపించిన పారిశుంధ్య తదితర పరిశీలించి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి సమస్యలున్న వెంటనే తమ దృష్టికి తెస్తే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మమత పోచయ్య, మాల మహానాడు రాష్ట్ర నేత నీరుడి స్వామి, మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, వార్డు అధ్యక్షులు బాకీ స్వామి, నాయకులు పొన్నాల కుమార్, పాములపర్తి స్వామి పాల్గొన్నారు.

## త్రీశక్తి ఆలయాల్లో... ప్రముఖుల ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ త్రీశక్తి ఆలయాలు శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ నల్ల పోచమ్మ ఆలయాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్లేశం, రామరాజు, నేతలు షరీఫ్, సారిక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### తూప్రాన్ సిఐ రంగా కృష్ణ




**ప్రజాపక్షం/వెల్దుర్తి:** ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ సీఐ రంగకృష్ణ అన్నారు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుక్ నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి వివరించారు. సైబర్ నేరాల్లో ఎలాంటివి ఉంటాయో, వాటిని ఎలా నివారించుకోవాలో వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా తగ్గించవచ్చో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్ఐ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంబం

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. బుదవారం పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

# సిద్ధిపేట మున్సిపాల్టీలో అవినీతి రాజ్యం



**ప్రజాపక్షం/ సిద్ధిపేట :** సిద్ధిపేట మున్సిపాల్టీలో అవినీతి రాజ్యం ఏలుతుం దని సామాజిక కార్యకర్త గాదగోని చక్రదర్ గౌడ్ అన్నారు. తెలంగాణ జాతీయ వజ్రోత్సవాల సందర్భంగా నిధుల గోల్‌మాల్‌పై మున్సిపల్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అవినీతిపై ఏసిబిపై విచారణ జరుపాలని కోరుతూ సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా చక్రదర్‌గౌడ్ మాట్లాడుతూ సిద్ధిపేట మున్సిపాల్టీలో అవినీతి రాజ్యమేలు తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ జాతీయ వజ్రోత్సవాల వేడుకలను పురస్కరిం చుకొని 7.5 లక్షల రూపాయల గోల్‌మాల్‌పై ఏసిబి విచారణ జరిపి.మూడు నెలలు గడ స్తున్న నేటికి చర్యలు తీసుకోకపోవటం పలు అనుమానాలకు తావిస్తుందని చక్రదర్ గౌడ్ అన్నారు. మున్సిపల్ బాక్స్ టెండర్ పేరిట మున్సిపల్ చైర్‌పర్సన్ ,కమిషనర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని దారి మళ్లీంచి జెబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు మున్సిపల్ అవినీ తిపై మౌనం వహించటం శోచనీయమన్నారు. మున్సిపల్ అవినీతిలో భాగస్వాములైన అధి కారులు, రాజకీయనాయకులపై రాజీలేని పోరాటం చేస్తానని చక్రదగర్ గౌడ్ స్పష్టం చేశారు.

# ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

## బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఖమ్మం వెలుగుమ ట్లలో భూదాన్ భూముల్లో గత పదేళ్ళుగా 600 గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించే బదులు గుడిసెలను బలవంతంగా నిర్ధాక్షిణ్యంగా నేల మట్టం చేసి ఆ నిరుపేదలను రోడ్డున పడే యడం అత్యంత దుర్మార్గమని, ప్రజా ప్రభుత్వం చేసే పని ఇదేనా అని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటి పాముల వెంకట్రాములు తీవ్రంగా విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా 2000 మంది పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చుట్టుముట్టి మహిళలు, వృద్ధులు, చంటి పిల్లలు అని చూడ కుండా భయభ్రాంతులకు గురిచేసి ప్రొ క్రేన్లతో ఇళ్లను కూల్చివేయడం మహా దారుణమ న్నారు. కనీసం కొంతకాలం గడువు ఇవ్వాలని ప్రాధేయపడిన అధికారులు మానవత్వాన్ని మరచి ప్రవర్తించారన్నారు. అప్పులు చేసుకుని కట్టుకున్న ఇళ్ళను కళ్ళముందే కూల కొడు తుంటే వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ నమ్మి ఓటేస్తే ఈ విధంగా కూల్చి మా జీవితా లని నాశనం చేస్తారా అని ప్రశ్నించిన పట్టించు కున్న వారే లేరన్నారు. ప్రభుత్వం ఇకనైనా ఇటువంటి దుశ్చర్యలకు స్వస్తి పలకాలని ,తక్ష ణమే వారికి తాత్కాలికంగా ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని, ఆతరువాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గుడిసె వాసులకు పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించాలని లేనిచో పేద ప్రజల ఆగ్రహానికి గత ప్రభుత్వాల లాగా ఈ ప్రభుత్వం కూడాగు రికాక తప్పదని హెచ్చరించారు.

# శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పంటల సాగులో శాస్త్రీయ వ్యవ సాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని ములుగు ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ దీలిప్‌కుమార్ సూచిం చారు. మంగళవారం మండల పరిధిలోని అలిరాజీపేట గ్రామంలో నేల ఆరోగ్య నిర్వహణ నేల పరీక్ష అనే అంశా లపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులలో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించేందుకు, పంట ఉత్పాదకతను మెరుగుపరిచే పద్ధతులపై రైతులకు వివరించారు. అలాగే మట్టి పరీక్షల అధారంగా పోషకాల నిర్వహణ ప్రణాళిక తయారు చేయడం, సమతుల్య ఎరువుల వినియోగం లాంటి అంశాలపై ప్రయోగిక శిక్షణ ఇచ్చారు. నేలలో సేంద్రియ పదార్థాల పెంపు, పిహెచ్ స్థాయి నియంత్రణ,



పంటల మార్పిడి, కంపోస్టింగ్, సమగ్ర పోషక నిర్వహణపై ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవ సాయ విస్తరణ అధికారి శరణ్య,ఆత్మ అసిస్టెంటు మేనేజర్ క్రాంతి, ఎప్‌పిఒ చైర్మన్ బాపురెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# జాలపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

## -జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ప్రజల సహకారంతో జాలపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆభివృద్ధి చేసి ఆద ర్శంగా తీర్చిదిద్దుతానని జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం జాలపల్లి గ్రామంలో సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ అధ్యక్ష తన గ్రామ 3వ పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటింటికి మంచినీళ్ల, పారిశుధ్యం, ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజి ఎస్ నిధుల కోసంలాంటి వాటిపై ప్రణాళికలు తయారు చేసి, పాలకమండలితో అమోదం తెలిపినట్లు, వాటి అమ లుపై అధికారులను ఆదేశించినట్లు సర్పంచ్ కమలాకర్



యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామం అభివృద్ధికై కృషిచేస్తామని, గ్రామంలోని అర్హులైన అందరికి ప్రభుత్వం ద్వార సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా ఆందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు కష్టసుఖాల్లో పాలుపంకుంటా మని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# దళిత,రజకులపై దాడి అమానుషం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** రాష్ట్రంలో దళిత, రజకులపై జరుగుతున్న దాడులు అమానుషమని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జగదేవ్‌పూర్ మండల రజక సంఘం అధ్యక్షులు రాచకొండ సీతారాములు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాత రలో దేవాలయంలోకి దైవదర్శనానికి రజకులు వెల్లుతున్న క్రమంలో కొంతమంది రెడ్డి కులస్థులు అడ్డుకోని రజకులపై దాడి చేయడంతో పాటు రెండు నెలల చిన్నారి మృతి చెందిన సంఘటనకు నిరసనగా బుధవారం జగదేవ్‌పూ ర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిర సన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ నిర్మ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు రాచకొండ సీతారాములు మాట్లా డుతూ అగ్రరవర్ణ దురహంకారంతో వ్యవహరిస్తూ రెడ్డి



కులస్థులు దైవదర్శనాన్ని అడ్డుకొని దాడి చేయడం పట్ల ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సమ స్యను పక్క దోవ పట్టించి నిందుతులను కాపాడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. బాధిత కుటుం బానికి ప్రభుత్వం న్యాయం చేయని పక్షంలో పెద్ద ఎత్తున అన్ని జిల్లాలలోఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. రజక సంఘం నాయకులు యాదగిరి, బాల్‌నర్సయ్య,మనోహర్,భాస్కర్, దుర్గ య్య,నర్సింలు,కన కయ్య,కిష్టయ్య,మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో ప్రశాంతంగాప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/సిద్ధిపేట :** సిద్ధిపేట జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాం తంగా ప్రారంభమైనాయి.పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థు లను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోని నిర్వాహకు లను అనుమతించారు. పరీక్ష కేంద్రాల్లో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసి. బిఎన్‌ఎస్ 163 సెక్షన్ విధిం చారు. పరీక్ష కేంద్రాలకు ఐదు నిమిషాలకు ఆలస్యమైన పరీక్ష కేంద్రాలకు లోనికి అనుమతించారు. మొదటి రోజున 10560 విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 10201 విద్యార్థులు హాజరైనారు. 359 విద్యార్థులు గైర్హాజ రయ్యారు. పరీక్ష కేంద్రాలకు జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా ఇంటరి విద్యాధికారి రవీందర్‌రెడ్డిలు పరిశీలించారు.



సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ క్షేత్ర స్థాయిలో పరిశీ లించారు.ఇంటర్మీడియట్ బోర్డు 2026మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా విధులను నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్‌ను ఆదేశించారు. ఎక్కడ ఏలాంటి మాస్ కాఫియింగ్ జరుగకుండ చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఫోన్ అనుమతి లేదని పూర్తిగా చెక్ చేసుకొని లోనికి అనుమతించాలన్నారు.

# గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు మార్చి 02 నుండి 13 వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగు తుందని ఎంపిడివో ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు.మండంలో 24 గ్రామ పంచాయితీలకు మొదటి విడ తగా 02 నుండి 07 వరకు బేగంపేట,బెజ్జంకి,బెజ్జంకి క్రాసింగ్,చీలాపూర్,చీలాపూర్ పల్లి,దాచారం,దేవక్క పల్లి,గాగిల్లాపూర్, గూడెం ,గు గ్గిళ్ళ,గుండారం గ్రామాల వార్డు సభ్యులు హాజరు కావాలని తెలిపారు.

# మహిళా భవనాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో మరియు వెంకటాపూర్ కె MGNREGS నిధులతో ఇందిరా మహిళా సమైక్య భవనం కు గౌరవ సర్పంచ్ నరేందర్, శ్రీమతి ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి గారి అధ్యక్షతన భూమి పూజ చేయడం జరిగింది. మహిళా సంఘాల కనవుగా మహిళలు సమావేశాలు సభలు కూర్చుని మాట్లాడుకోవడానికి ఈ మహిళా భవనాలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ ఎంపీడీఓ రాజిరెడ్డి, ఉప సర్పంచ్ గజం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు వెంకట గౌడ్, వార్డు సభ్యులు, పిఆర్‌ఏ ఈ శరత్ పవన్, ఏపీఎం అశోక్, పంచాయతీ సెక్రటరీ ప్రేమ, నర్సింలు, ఐకేపీ సీసీ అమృత రవి, ఫీల్డ్ అసిస్టెంట్ వివో, ఓబీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాలలలో ఎవరైనా చనిపోతే స్పృష్టి ఉన్నది ముట్టుకోమ్ అంటున్న ఆర్ఎంపి డాక్టర్లు

## జిల్లా వైద్యాధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలనీ మండల ప్రజల వేడుకోలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సరి యైన వైద్యం లేక ఎంతో మంది చనిపోతున్నారని రాష్ట్ర ప్రభు త్వము ప్రభుత్వ డాక్టర్లు సరిపోక పోవడంతో గ్రామాలలో మండల కేంద్రాలలో ఆర్ఎంపీ డాక్టర్లకు సర్టిఫికెట్ ఇచ్చి ప్రజలకు ప్రథమ చికిత్స అందించాలనే ఉద్దేశంతో ఆర్ఎంపీ డాక్టర్లకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం జరిగింది. మండల కేంద్రంలో శివరాత్రి ముందు ఒక మహిళ చనిపోవడంతో ఆ కులానికి చెందిన ఎవరికైనా జ్వరం వచ్చిన అస్వస్థకు గురై ఆర్ఎంపి డాక్టర్ల దగ్గరకు వస్తే మీకు స్పృష్టి ఉంది దూరమండండి,అంటూ డాక్టర్లు పేషంట్లను ముట్టుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో ఎవరైనా చనిపో యినట్లయితే ఆ కులానికి స్పృష్టి ఉన్నది అని ప్రస్తుతం మేము ముట్టుకోము అంటూ రోగులను ముట్టుకోవడం లేదు కనీసం మెడి సిన్ అయినా రాయడం లేదని పలువురు వాపోయారు. వేరే సమ యాలలో ఒక్కొక్క పేషెంట్ దగ్గర వేలకు వేలు బిల్లులు గుంజుతూ ఆర్ఎంపీ డాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారు. డాక్టర్లే పేషెంట్లను కాపాడి పునర్జన్మ ప్రసాదిస్తారని ప్రజలు నమ్ముకొని డాక్టర్ల దగ్గరికి వస్తే తీరా చూస్తే ఈ విధంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి ఆర్ ఎంపీ డాక్టర్ లపై కఠిన చర్యలు తీసుకొని వారి యొక్క లైసెన్సులను రద్దు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సేంద్రియ వ్యవసాయంపై ప్రజలకు అవగాహన



**ప్రజాపక్షం/నర్సాపూర్:** అచ్చంపేట గ్రామంలో నీ రైతు లకు బుధవారం మల్లారెడ్డి వ్యవ సాయ విశ్వవిద్యాలయానికి చెం దిన విద్యార్థులు ఆధునిక వ్యవ సాయ సాంకేతిక పద్ధతులపై రసాయనాల అధిక వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వివరిం చడం జరిగింది. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుల్చమ్మ, బిక్ష పతి, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ఆంజనేయులు, కృష్ణ, ప్రవీణ్, మల్లారెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు హేమలత, దీప్తి, శ్రీ వైష్ణవి, హరిణి, మృణాళిని, శిరీష, గ్రామ కార్య దర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## దర్దేపల్లిలోని ప్రాథమిక పాఠశాలకు టీవీ బహుకరణ

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని దర్దేపల్లి ప్రాథమిక పాఠశాలకు రిటైర్డ్ హెచ్ఎం వడిచర్ల సుధాకర్ 1 నుండి 5వ తరగతి విద్యార్థుల ప్రయోజనార్థమై పాఠశాలకు జీవితాంతం జ్ఞాపకంగా రూ.12వేల విలువగల ఎల్ ఈడీ టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సూర్యప్రకాశ్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన హెచ్ఎం సుధాకర్ అందించిన టీవీ పాఠశాలలోని పిల్లలకు వినోదాన్ని అందించి విజ్ఞానం పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు.ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటేశం, ఉపాధ్యాయులు నర్సయ్య, నాగజ్యోతి, శ్రీనివాస్, ఝాన్సి రాణి, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అరైవ్ ఆలైవ్ అవగాహన

ప్రజాపక్షం/నర్సింహులపేట: నర్సింహులపేట మండల కేంద్రంలో స్థానిక పోలీసులు అరైవ్ అలైవ్లో భాగంగా బుధవారం అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడం ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు శాఖ అరైవ్ అలైవ్ పేరుతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.అందులో భాగంగానే నర్సింహులపేట పోలీసులు ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు.మద్యం సేవించి వాహనం నడపడం రాంగ్ సైడ్ డ్రైవింగ్ ,ట్రిబుల్ రైడింగ్ లాంటి నిర్లక్ష్యపు చర్యలు ప్రమాదాలకు కారణమని,రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబం రోడ్డు పాలవడమని అలా జరగకుండా ఉండాలంటే సురక్షితంగా ఇల్లు చేరాలని పోలీసులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులు అజిత్,జోగేంద్రసింగ్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి దివ్యంగా విద్యార్థుల కీడా పోటీల్లో మెరిసిన మహర్షిష

ప్రజాపక్షం/నర్సింహులపేట: నర్సింహులపేట మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థి మహర్షిష దివ్యంగా రాష్ట్రస్థాయి కీడా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచింది.టీచర్లు తెలిపిన వివరాల ప్రకారం.. హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న మహర్షిష ఈనెల 17న హైదరాబాద్ నాంపల్లిలోని దోమలగూడలో రాష్ట్ర స్థాయి దివ్యంగా విద్యార్థుల క్రీడా పోటీలు నిర్వహించగా అందులో పాల్గొని షాట్పుట్లో ప్రథమ,లాంగ్జంప్లో ద్వితీయ,రన్నింగ్లో తృతీయ బహుమతి గెలుచుకుంది.విద్యార్థినిని ఎంఈవో రాంమ్మోహన్, స్కూల్ ఇంచార్జి హెచ్ఎం రమాదేవి,టీచర్లు అభినందించారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

ప్రజాపక్షం/నర్సింహులపేట: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగా నిలుస్తుందని సర్పంచ్ పెదమాముల యాకయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మసీదులో సర్పంచ్ యాకయ్య,ఉపసర్పంచ్ కాస యాకయ్యలు రంజాన్ ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్,వెంకన్న,గోపి,సంపత్,ముస్లిం పెద్దలు జహూర్,మైనోద్దీన్,ఖాన్,మున్వర్,నయింమ్ పాషా,మైపాషా,మస్తాన్,అన్వర్,అబ్జల్,ఖాజా మీయా,జాఫర్,శంషోద్దీన్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాట్లు

జిల్లా ఎస్పి పరితోష్ ఫంకజ్



ప్రజాపక్షం /సంగారెడ్డి : జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్ల మధ్య ప్రారంభమైయాయి. జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ప్రథమ సంవత్సరం మొదటి పేపరు పరీక్షల నేపథ్యంలో సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని కాలేజ్, ఎస్.వి. జూనియర్ కాలేజ్, పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసారు. జిల్లా ఎస్పీ పరితోష్, పంకజ్ అక్కడి ఏర్పాట్లు చేసిన బందబస్తు ఏర్పాట్లను ,మెడికల్ ఎమెర్జెన్సీ టీమ్ను కనీస వసతులను తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్. యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ,కేంద్రాల పరిసరాల్లో ఎవ్వరూ గుంపులుగా తిరగడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఉదయం 9.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుచున్నందున పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఏలాంటి జిరాక్స్ సెంటర్లను తెరవి ఉంచరాదు అన్నారు.

## అప్పని జయదేవ్పై కక్ష పూర్వక ఆరోపణలు ?

ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన స్కూల్ అసిస్టెంట్ అప్పని జయదేవ్ పై వస్తున్న ఆరోపణలు కక్షపూర్వకమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు జయదేవ్ రాఘవపట్నం ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఉండగా పై అధికారుల ఆదేశాలతో డిప్యూటేషన్ పై డిఎస్ఓగా నియమితులయ్యారు ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యలయం నుంచి తన విధులు నిర్వర్తిస్తున్నారు కొంతమంది వ్యక్తులు స్కూలుకు హాజరుకావడం లేదని జయదేవ్పై ఆరోపణలు చేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారుల ఆదేశాల మేరకు ఆయన డిప్యూటేషన్లో పనిచేస్తున్నారని అయినప్పటికి తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేయడం సరికాదని వారు పేర్కొన్నారు ఇదిలా ఉండగా జయదేవ్ గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు రాఘవపట్నం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం శిథిలావస్థలో ఉండటంతో తన వంతు నగదు సహాయం అందించడంతో పాటు గ్రామంలోని దాతలను ప్రోత్సహించి అంగన్వాడి భవనాన్ని మెరుగుపరిచే కార్యక్రమానికి ముందుండి సహకరించారు నిరంతర పిల్లల విద్యాభివృద్ధిలో తోడ్పాటు అందించడంలో చివరి జయదేవ్ ఒక అడుగు ముందు ఉంటాడని చదువుల్లో ప్రతిభ కనబరిస్తూ పై చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థులకు కూడా నగదు సహాయం అందిస్తూ ప్రోత్సాహం కల్పిస్తున్నారని గ్రామ పెద్దలు తెలిపారు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యక్తి పై నిరాధార ఆరోపణలు చేయడం తగదని వాస్తవాలను తెలుసుకుని తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

## భారత్ మార్కెట్ కబళించేందుకు అమెరికా కుట్ర

ఎర్రజెండా బలపడితేనే

ప్రజాస్వామ్యానికి ఊపిరి




ప్రజాపక్షం/మహబూబాబాద్: సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అమెరికా సామ్రాజ్యవాదం భారత్ కు హాని చేస్తుందని దేశంలో మోదీ ప్రభుత్వం చేతకానితనం మూలంగానే దేశ మార్కెట్ ను కబళించేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుందని, రైతుల ప్రయోజనాలను మోదీ అమెరికాకు తాకట్టు పెడుతున్నాడని, ఎర్రజెండా బలపడితేనే ప్రజాస్వామ్యానికి ఊపిరి అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ లో పెరుమాళ్ళ జగన్నాధం భవన్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఎస్ వీరయ్య మాట్లాడారు. దేశంలో బిజెపి ఆధీనంలోని మోదీ ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టిందని విత్తన చట్టంతో అమెరికాకు లాలూచీ పడుతుందని ఇది సిగ్గు పడాల్సిన విషయమని అన్నారు . ప్రపంచాన్ని ట్రంప్ బెదిరిస్తున్నాడని పేరు చెప్పకుండా భారత్ ను ఆంక్షలు విధిస్తున్నాడని విమర్శించారు. భారతదేశంలో అమెరికా ఉత్పత్తులను అమ్ముకునేందుకు వీలు లేకుండా అడ్డుకున్నందుకు 25% జరిమాన వేశాడని, అమెరికాలో మనం వస్తువులు అమ్ముకోవడానికి వెళ్తే మరో 25% సుంకాలు విధిస్తున్నాడని రష్యా వద్ద పెట్రోల్ ఉత్పత్తులు కొనకుండా బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఈ విధానాలకు మోదీ ప్రభుత్వం తల వంచిందని విమర్శించారు. అదాని అంబానీ లకు మేలు చేయడం కోసమే మోదీ ప్రభుత్వం అమెరికాకు తలగ్గిందని దుయ్యబట్టారు. భారత్ పై అమెరికా విధించిన సుంకాలకు వ్యతిరేకంగా మోదీ ప్రశ్నించకపోవడంతో అమెరికాలోని భారతీయ సంతతికి చెందిన ఇద్దరు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదించి భారతపై విధించిన సుంకాలను రద్దు చేయించారని అన్నారు. అమెరికా ధాన్యం, పాలు కూరగాయలు భారత్ మార్కెట్లో విక్రయిస్తే దేశ రైతుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. భారత ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం అమెరికాకు తాకట్టు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేశంలో ఎర్రజెండా బలపడితేనే ప్రజాస్వామ్యానికి మనుగడ అని ప్రజా ప్రయోజనాలు నెరవేరుతాయని అన్నారు. ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలను పెంపొందించేందుకు కార్యకర్తలు పనిచేయాలని అన్నారు . ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య, ఆకుల రాజు, గునగంటి రాజన్న, అల్వాల వీరయ్య, కుంట ఉపేందర్, కందునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వెంకన్నస్వామి బ్రహోత్సవాల గోడ పత్రిక అవిష్కరణ..

ప్రజాపక్షం/నర్సింహులపేట: నర్సింహులపేట మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాల గోడ పత్రికను ఆలయచైర్మన్ వేముల విజయ్పాల్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు.మార్చి ఒకటో తేది నుండి 6వ తేది వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతాయని తెలిపారు.బ్రహ్మోత్సవాలు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్నిరకాల చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా మార్చి 4న స్వామివారి కళ్యాణం వైభవోపేతంగా జరుగుతుందని చేప్పారు. ఈవో వెంకటరావు,ధర్మకర్తలు మధుసూదన్, సుధకర్ రెడ్డి,సోమలింగం,జ్యోతి,అర్చకులు నందనాచార్యులు ,రామాచార్యులు,జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్,ఉపసర్పంచ్ కాస యాకయ్య,జినుకల రమేష్ పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

హాజరు శాతం 96.90 నమోదు.

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరామ్

ప్రజాపక్షం /సంగారెడ్డి : జిల్లాలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుదవారం ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ ,సంస్కృతం భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా సజవుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరామ్ తెలిపారు. మొత్తం 18,179 మంది విద్యార్థులకు గాను 17,616 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సు కు చెందిన 16,438 మంది ,వృత్తి (వోకేషనల్) కోర్సుకు చెందిన 1,178 విద్యార్థులు ఉన్నారు. మొత్తం హాజరు శాతం 96.90 గా నమోదైందని, ఎటువంటి మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్ రెండు పరీక్ష కేంద్రాలను,సభ్యులు 11 కేంద్రాలను, ,హెచ్పీసీ సభ్యులు 4 కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్లు 11 కేంద్రాలను సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవిందరామ్ తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్: ఆల్ ఇండియా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పిలుపులో భాగంగా బుధవారం జిల్లా లేబర్ ఆఫీస్లో ఏఐటీయూసీ కార్మికులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేట్ సంస్థలకు ఇవ్వొద్దని, ప్రైవేట్ సంస్థకు అప్పగించిన తీరును మానుకోవాలన్నారు. 60 సంవత్సరాల దాటిన కార్మికులకు సంక్షేమ ఫలాలు అందింపచేయాలన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ నాయకులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుద్దాల యాదగిరి, సోమన్నారాయణ, విజయ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

ప్రజాపక్షం/జఫర్గఢ్: టెన్త్, ఇంటర్ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) మండల శాఖ అధ్యక్షులు అంచూరి సురేష్ సూచించారు. మండలంలోని టీబీ తండా శివారులో గల మా ఇల్లు ప్రజాదరణ అనాథాశ్రమంలోని పదవ, ఇంటర్ విద్యార్థులకు బుధవారం అవోపా మండల శాఖ పరీక్షల మెటీరియల్ను అందజేసింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను ఏర్పాటుచేసుకుని ఆ దిశగా క్రమశిక్షణతో కృషి చేస్తే ఆ లక్ష్యాలను సులువుగా సాధించుకోగలుగుతారన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా ఉపాధ్యక్షులు బెలిది పూర్ణచందర్, అంచూరి యుగంధర్, సోమన్న, సుధీర్, బోనగిరి శ్రవణ్కుమార్, గందె సోమన్న, బజ్జూరి సంతోష్ కుమార్, నాగరాజు, అక్షిత్, ఆశ్రమ ఇంచార్జి పూజ, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయం హుండీ లెక్కింపు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద హుండీ లెక్కింపు బుధవారం లెక్కించారు. హుండీల ద్వారా మొత్తం రూ.11వేలు వచ్చినట్లు సర్పంచ్ ఆరె రవికుమార్ తెలిపారు. హుండీలోకి ఎలుకలు ప్రవేశించి దాదాపు రూ.3వేల నోట్లను ముక్కలు ముక్కలుగా కొట్టి చింపేసినట్లు తెలిపారు. లెక్కింపులో ఉప సర్పంచ్ రాజు, యాదగిరి, నర్సయ్య, మధు, శ్రీనివాస్గౌడ్, నారాయణగౌడ్, పాల్గొన్నారు.

## పడమటి కేశవాపూర్లో మహిళాభవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు ఆధ్వర్యంలో మహిళా భవన నిర్మాణానికి ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళ సంఘటిత శక్తికి వారి సమావేశాల నిర్వహణకు ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడెం నరేందర్, ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, మహిళా గ్రూపుల సీఏలు, గ్రూప్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.